ఎస్పీ ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదికకు 32 ఫిర్యాదులు

విశాలాంధ్ర బ్యూరో-అనకాపల్లి: ప్రజా సమస్యలను చట్టపరిధిలో సత్వరమే పరిష్కరించాల్సిందిగా సంబంధిత పోలీసు అధికారులకు అదనపు ఎస్పీ ఎం.దేవ ప్రసాద్ ఆదేశాలు జారీ చేశారు. జిల్లా పోలీసు కార్యాలయంలో నిర్వహించిన ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదికకు వచ్చిన 32 ఫిర్యాదుల్లో ఆస్తి తగాదాలు, కుటుంబ కలహాలు, చీటింగ్ తదితర సమస్యలు ఉన్నట్లు గుర్తించారు. ప్రతి సోమవారం నిర్వహించే ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమంలో, జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా ఆదేశాల మేరకు, అదనపు ఎస్పీ నేరుగా ఫిర్యాదుదారుల నుంచి అర్జీలను స్వీకరించి, వారితో ముఖాముఖిగా మాట్లాడి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఫిర్యాదులన్నింటిపైనా చట్టపరంగా విచారణ జరిపి బాధితులకు న్యాయం చేస్తామని, సమస్యలను త్వరితగతిన పరిష్కరిస్తామని ఈ సందర్భంగా అదనపు ఎస్పీ హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఎస్సై డి.వెంకన్న పాల్గొన్నారు.

సంతలో చెత్త నుంచి విముక్తి కలిగించండి

కలెక్టర్ కు తుమ్మపాల గ్రామస్తుల వినతి

విశాలాంధ్ర-అనకాపల్లి: మేజర్ పంచాయతీ తుమ్మపాల సంతలో పేరుకుపోయిన చెత్తను తొలగించి ఆ కంపు నుంచి విముక్తి కలిగించాలని డిమాండ్ చేస్తూ గ్రామస్తులు కలెక్టర్కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా గ్రామస్తులు మాట్లాడుతూ. తుమ్మపాల గ్రామ ప్రజలు కాకుండా బవులువాడ , దిబ్బపాలెం గ్రామ ప్రజలు ప్రతిరోజూ అదే దారి గుండ ప్రయాణము చేయుచున్నారు. తుమ్మపాల సంతబయలు నందు తుమ్మపాల గ్రామ పంచాయితీ వారు తుమ్మపాల గ్రామములో యున్న చెత్త ను సంతబయలులో డంప్ చేస్తున్నారు. తుమ్మపాల గ్రామ ప్రజలు యావన్మంది సర్పంచ్ని, పంచాయితీ సెక్రెటరీ నీ కలిసి సంతబయలులో యున్న చెత్తను తొలిగించమని అనేకసార్లు మొరపెట్టుకున్నామన్నారు. అయిన వారు మా విన్నపమును పరిగణలోకి తీసుకోకుండా నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరించుచున్నారు. తుమ్మపాల గ్రామములో సుమారు ఇరువది వేల జనాభా కలిగియున్నది. ఈ చెత్త ఈ సంతలో డంపింగ్ చేయడం వలన గ్రామములోయున్న ప్రజలు అనేక రోగములకు గురికావలసి వస్తుంది. ఇదే దారి గుండా బవులువాడ, దిబ్బపాలెం ప్రజలు ప్రతి రోజూ ప్రయాణం చేయుట వలన ఆ సంతలో పేరుకుపోయిన చెత్త వలన వర్షము పడినప్పుడు గాని, తుఫానులు సంభవించనప్పుడు గాని రోడ్డుపై నీరు నిల్వ ఉండి దుర్గంధము వెదజల్లడమే కాకుండా కుక్కలు, పందులు చనిపోయిన జంతువులను పీక్కు తింటూ ఆ దారి గుండా వచ్చిన ప్రజలను భయభ్రాంతులకు గురిచేయుచున్నవి. ఆ దారి గుండా వెళ్ళు స్కూలు పిల్లలను, పెద్దలను కుక్కలు కరవడము కూడా చేయుచున్నవి. ఈ చెత్త ఇక్కడ విపరీతముగా పేరుకుపోవడం వలన చిన్న పిల్లలకు, స్కూలు పిల్లలకు , పెద్దలకు మలేరియా జ్వరములు, డయేరియా వంటి వ్యాధులు డాక్టర్లు కూడ పోల్చలేని జబ్బులు వస్తున్నందున ప్రజలు భయ భ్రాంతులకు గురవుచున్నారు. ఈ సంతలో సుమారు 150సం?ల క్రింత నుండి శ్రీశ్రీశ్రీ పోలిపల్లి అమ్మవారి గుడి ఉంది. ఈ అమ్మవారి పండగ ప్రతీ సంవత్సరము మార్చి నెలలో అతి వైభవముగా జరుపబడుచున్నది. ఈ పోలిపల్లి అమ్మవారి జాతర తిలకించుటకు చుట్టుప్రక్కల ఉన్న గ్రామముల నుండి జనము అధిక సంఖ్యలో వస్తారని అన్నారు. కాని ఈ చెత్త నుండి వెలువడే దుర్వాసనకు భయపడి అమ్మవారిని దర్శించుకొనుటకు ఏ ఒక్కరూ ముందుకు రావడం లేదన్నారు. తుమ్మపాల గ్రామ ప్రజలనే కాకుండా బవులువాడ, దిబ్బపాలెం ప్రజలను శ్రీ పోలిపల్లి అమ్మవారి గుడిని కూడా రక్షించవలసిందిగా వారు కోరారు.

అర్జీలు సకాలంలో పరిష్కారం చేయాలి

జాయింట్ కలెక్టర్ జాహ్నవి

విశాలాంధ్ర-అనకాపల్లి కలెక్టరేట్ : ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పి జి ఆర్ ఎస్) కార్యక్రమంలో 214 అర్జీలను ప్రజలు తమ వ్యక్తిగత, సామాజిక సమస్యలపై అందజేసారు. పి జి ఆర్ ఎస్ కార్యక్రమంలో వచ్చిన అర్జీలను సకాలంలో పరిష్కారం చేయాలని జాయింటు కలెక్టరు ఎమ్. జాహ్నవి అధికారులను ఆదేశించారు. సోమవారం జిల్లా కలెక్టరు కార్యాలయంలో నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో జాయింటు కలెక్టరు ఎమ్. జాహ్నవి, జిల్లా రెవిన్యూ అధికారి వై ఎస్ వి కె జి ఎస్ ఎల్ సత్యనారాయణరావు, హౌసింగు పి.డి. శ్రీనివాసరావు, ఎస్.డి.సి. మనోరమ ప్రజల నుండి అర్జీలు స్వీకరించారు. ప్రజలు అందజేసిన అర్జీల సమస్యల గూర్చి సంబంధిత జిల్లా అధికారులతో మాట్లాడి అర్జీల పరిష్కారానికి ఆదేశాలు జారీచేసారు.ప్రజా సమస్యల పరిష్కార వేదిక(పి జి ఆర్ ఎస్) కార్యక్రమంలో వచ్చిన అర్జీలను క్షుణ్ణంగా పరిశీలించి, అర్జీదారునితో మాట్లాడి సకాలంలో చర్యలు తీసుకోవాలని, అర్జీలు తిరిగి ఓపెన్ కాకుండా చర్యలు తీసుకోవాలని జాయింటు కలెక్టరు తెలిపారు. అధికారులు అర్జీదారునితో మాట్లాడాలని, అర్జీదారుని అర్థమయ్యేవిధంగా సమస్య పరిష్కారం గూర్చి తెలియజేయాలని తెలిపారు. జిల్లా వ్యాప్తంగా మండల కార్యాలయాలలో ప్రతి సోమవారం ప్రజా సమస్యల పరిష్కార వేదిక(పి జి ఆర్ ఎస్) కార్యక్రమం నిర్వహిస్తున్న విషయాన్ని గ్రామ స్థాయిలో సిబ్బంది ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధికారులు పాల్గొన్నారు.

బాలికపై అత్యాచార కేసులో యువకుడికి ఫోక్సో, ఐటీ యాక్ట్ కింద కేసు నమోదు

- మహిళల పై ఎటువంటి అఘాయిత్యాలు జరిగిన 24 గంటల్లో ఛేదిస్తాం : డీఎస్పీ విష్ణు స్వరూప్

విశాలాంధ్ర-యలమంచిలి: మైనర్ బాలిక పై జరిగిన అత్యాచార కేసులో నిందితుడు మల్ల రూపేష్(27) ను పోక్స్, ఐటి యాక్ట్ కింద కేసు నమోదు చేసి కోర్టుకు తరలిస్తున్నట్లు పరవాడ డి.ఎస్.పి వల్లం విష్ణు స్వరూప్ తెలిపారు. సోమవారం యలమంచిలి టౌన్ పోలీస్ స్టేషన్లో జరిగిన విలేఖరుల సమావేశంలో డి.ఎస్.పి విష్ణు స్వరూప్ మాట్లాడుతూ పట్నంలో 8వ తరగతి చదువుతున్న13 సంవత్సరాల బాలికపై, ఉల్లకపేటకు చెందిన మల్ల రూపేష్ (27) అనే యువకుడు గత డిసెంబర్ మొదటి వారంలోనూ, ఆఖరి వారంలోను రెండు దపాలుగా అత్యాచారం చేసినట్లు, బాలిక తల్లి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి ఫోక్సో, ఐటి యాక్ట్ కింద కేసు నమోదు చేసి కోర్టుకు తరలిస్తున్నట్లు తెలిపారు. మహిళలపై ఎటువంటి అఘాయిత్యాలు జరిగిన 24 గంటల్లో యాక్షన్ తీసుకొని సత్వర న్యాయం చేయడం జరుగుతుందని అన్నారు. అలాగే పట్నం నుండి, రైల్వే వంతెనపై నుండి రాత్రులు వస్తున్న హెవీ లోడ్స్ లారీలపై దృష్టి సారించమని స్థానిక ఎస్ఐ సావిత్రికి, ట్రాఫిక్ ఎస్ఐ రామకృష్ణకు తెలిపారు. ఈ సమావేశంలో పట్టణ ఎస్ఐ కే సావిత్రి పాల్గొన్నారు.

గీత కార్మిక సహకార సంఘాలకు మాత్రమే మద్యం షాపులు కేటాయించాలి - పెంకె మారేసు

విశాలాంధ్ర-యలమంచిలి: గీత కార్మిక సహకార సంఘాలకు మాత్రమే మద్యం షాపులు కేటాయించాలని, జీవో నెంబర్ 13 రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ సోమవారం యలమంచిలి పట్టణంలో గీత కార్మిక సహకార సంఘాలు సభ్యులు పెద్ద ఎత్తున ర్యాలీ నిర్వహించారు. అనంతరం యలమంచిలి తహసీల్దార్ కార్యాలయం వద్ద ధర్నా చేశారు. జీవో నెంబర్ 13కి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ఈ సందర్భంగా అనకాపల్లి జిల్లా గీత సహకార సంఘాల సమైక్య కన్వీనర్ పెంకె మారేసు మాట్లాడుతూ జీవో నెంబర్ 13 వలన గీత కార్మికులకు ఒరిగేది ఏమీ లేదని అన్నారు. ఈ జీవో గీత కార్మికులకు అన్యాయం చేసే విధంగా ఉందని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ జీవో మూలంగా మరల మద్యం సిండికేట్లు, మద్యం మాఫియాలకు నాయకులు చొరబడి మద్యం షాపులను బినామీ పేర్లతో తరలించకపోయే ప్రమాదం ఉందని, తక్షణం ఈ జీఓ ని రద్దు చేసి గీత కార్మిక సహకార సొసైటీలకు మాత్రమే 10% మద్యం షాపులను కేటాయించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. యలమంచిలి గీత కార్మిక సహకార సొసైటీ అధ్యక్షుడు దొడ్డి రామకృష్ణ మాట్లాడుతూ యలమంచిలి మండలంలో లేని గౌడ కులస్తులకు మద్యం షాపులు కేటాయించడమే విచిత్రంగా ఉందని ఆవేదన వ్యక్తం చేశారు. వ్యక్తులకు కాకుండా గీత కార్మిక సహకార సంఘాలకు మాత్రమే మద్యం షాపులు కేటాయించాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో యలమంచిలి నియోజకవర్గం యాతకుల సంక్షేమ సంఘం కో కన్వీనర్ పిల్లి శ్రీనివాస్, యలమంచిలి యాత సంక్షేమ సంఘం నాయకులు దొడ్డి వెంకటేష్, దుంగా బంగారి, రాంబిల్లి మండలం యాత సంక్షేమ సంఘం అధ్యక్షులు రంగల నాగరాజు, దుంగ అప్పారావు, అనుసూరి మోహన్ రావు, పూడి మారేసు, టిసిఎస్ మాజీ అధ్యక్షులు ఎల్లంకలు సూరిబాబు, దుంగ అప్పలనాయుడు, వాసంశెట్టి గోవిందు తదితరులు పాల్గొన్నారు.

బీజేపీ మండల అధ్యక్షుడిగా పిల్లా సతీష్

విశాలాంధ్ర-పరవాడ: బీజేపీ పరవాడ మండల అధ్యక్షుడిగా పెదముషిడివాడకు చెందిన పిల్లా సతీష్ రెండోసారి ఎన్నికయ్యారు. ఆర్మీలో పనిచేసి పదవీ విరమణ తర్వాత బిజెపి పార్టీలో చేరిన సతీష్ పార్టీ అభివృద్ధి కోసం సాయశక్తుల కృషి చేశారు. 2024 ఎన్నికల్లో కూటమి అభ్యర్థి గెలుపులో ఈయన కీలకపాత్ర వహించారు. సోమవారం పరవాడలో జరిగిన కార్యవర్గ సమావేశంలో ఆయనను రెండవసారి ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తనకు సహకరించిన జిల్లా అధ్యక్షుడు ద్వారపూడి పరమేశ్వరరావు, జిల్లా ప్రధాన కార్యదర్శి పట్టాభి ప్రసాద్, సీనియర్ నాయకులు ముత్యాల అప్పారావు, గండి నమో బాబు, దాలిబోయిన సంజీవరావు, బండారు రాజశేఖర్, బండారు రామునాయుడు మండల కమిటీ నాయకులకు కార్యకర్తలకు సతీష్ ధన్యవాదాలు తెలియజేశారు.

కైలాసపట్నంలో ప్రారంభమైన ఉపాధి పనులు

విశాలాంధ్ర-కోటవురట్ల: కైలాస పట్నం గ్రామంలో సోమవారం ఫీల్డ్ అసిస్టెంట్ సప్పారపు జ్యోతి, మేట్లు, కూలీల సమక్షంలో దుగ్గాడ కాలువ కైలాసపట్నం ఛానల్ వైస్ చైర్మన్ భీముని మాణిక్యాలరావు కోలా రమేష్ కొబ్బరికాయలు కొట్టి ఉపాధి హామీ పనులు. ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కూలీలు కొలతల ప్రకారం నాణ్యమైన పనులు చేపట్టి ప్రభుత్వం నిర్ణయించిన వేతనాలను పొందాలన్నారు. జాబ్‌కార్డ్ లేని వారికి జాబ్ కార్డు అందించాలన్నారు. జాబ్ కార్డు కలిగిన ప్రతి ఒక్కరు ఉపాధి పనులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో సప్పారపు సత్తిబాబు, గుంపిన శ్రీను, సప్పారపు ప్రియాంక, కొప్పల దుర్గ, పురం పార్వతి, కూలీలు పాల్గొన్నారు.

తీర్థాల్లో జోరుగా బల్లాటలు, కోడిపందాలు

లంచాల మత్తులో అసాంఘిక కార్యకలాపాలను అరికట్టలేకపోతున్న ప్రభుత్వ అధికారులు

పోలీసులు, కూటమి నేతలు సాక్షిగా బహిరంగంగా జూదం కోడిపందాలు, నాటుసారా, మద్యం విక్రయలు ...



విశాలాంధ్ర-చోదవరం: సంక్రాంతి పండుగ తర్వాత చోదవరం చుట్టుపక్కల గ్రామాల్లో నిర్వహిస్తున్న పండుగలు, తీర్థాల్లో జోరుగా జూదం, బల్లాటలు, కోడిపందాలు, నాటుసారా, చీప్ లిక్కర్ బహిరంగంగా తాండవిస్తోంది. లంచాల మత్తులో అసాంఘిక కార్యకలాపాలను అరికట్టలేకపోతున్న అధికారులు గ్రామాల్లో హింసకు కారణం అవుతున్నారని ప్రజాసంఘాలు ఆరోపిస్తున్నాయి. పోలీసులు సాక్షిగా కూటమి నేతలు అండదండలతో గ్రామాల్లో జరుగుతున్న తీర్థాల్లో లాటరీ బల్లలు, అసాంఘిక కార్యక్రమాలు బహిరంగంగా నిర్వహిస్తున్నారు. దీనిపై ప్రశ్నించే గొంతులు పై అక్రమ కేసులు బనాయిస్తామంటూ పోలీసులు, అధికారులు, ప్రజాప్రతినిధులు బెదిరింపులకు పాల్పడుతున్నారు అని స్థానికులు, మహిళ, ప్రజా సంఘాలు ఆరోపిస్తున్నాయి. తక్షణమే జిల్లా ఉన్నతాధికారులు తగిన చర్యలు తీసుకొని, గ్రామాల్లో అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడే అధికారులు, నాయకులు పై తగిన చర్యలు తీసుకోవాల్సిందిగా గ్రామస్తులు, మహిళలు, ప్రజా సంఘాలు డిమాండ్ చేస్తున్నాయి.

ఫీజుల పేరుతో విద్యార్థులను ఇబ్బంది పెడుతున్న కార్పొరేట్ విద్యాసంస్థలపై క్రిమినల్ చర్యలు తీసుకోవాలి

వామపక్ష విద్యార్థి సంఘాల ఐక్య వేదిక

విశాలాంధ్ర-అనకాపల్లి: రాష్ట్రవ్యాప్తంగా ఐక్య వామపక్ష విద్యార్థి సంఘాలగా ప్రైవేట్, కార్పొరేట్ కాలేజీలు ఫీజుల దోపిడీ కారణంగా విద్యార్థులు బలవ్మనరణాలకు పాల్పడుతున్న సంఘటనలపై చర్యలు తీసుకోవాలని ఇచ్చిన పిలుపులో భాగంగా జిల్లా కలెక్టర్ ఆఫీసు వద్ద ఏఐఎస్ఎఫ్, పిడిఎస్ఓ, ఎస్ఎఫ్ఐ విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో నిరసన తెలిపి జాయింట్ కలెక్టర్ జాహ్నవి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఏఐఎస్ఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎ. ఫణీంద్ర,పిడిఎస్ఓ రాష్ట్ర అధ్యక్షులు ఎన్. భాస్కర్, ఎస్ఎఫ్ఐ జిల్లా ప్రధాన కార్యదర్శి ఏం. రమణ మాట్లాడుతూ. రాష్ట్ర వ్యాప్తంగా అనేక ప్రైవేట్, కార్పొరేట్ విద్యాసంస్థలు ఇప్పుడు పరీక్షలు సమీపిస్తున్న వేళ విద్యార్థుల నుంచి ఫీజులు వసూలు చేయాలనే ఉద్దేశంతో విద్యార్థులపై అధిక ఒత్తిడికి గురి చేస్తున్నారని మండిపడ్డారు. ఆదివారం కూడా విద్య సంస్థలను విద్యారంగ నిబంధనలకి విరుద్ధంగా నడుపుతున్నారు.అటు పరీక్షల ఒత్తిడికి ఇటు ఫీజులు పేరుతో విద్యాసంస్థల యాజమాన్యాలు చేస్తున్న ఒత్తిడిని, ఫీజులు కట్టలేదని పదిమందిలో విద్యార్థుల్ని మానసిక వేదనకు గురిచేయడం లాంటి చర్యల వలన విద్యార్థులు రాష్ట్రంలో వరుసగా ఆత్మహత్యలకు పాల్పడుతున్నారు. మొన్ననే అనంతపురంలో కూడా ఒక సంఘటన జరిగింది. ఈ సంఘటనలపై విద్యార్థి ఆత్మహత్యలపై ప్రభుత్వం, విద్యాశాఖ మంత్రి తక్షణమే స్పందించాలని వరుసగా జరుగుతున్న విద్యార్థుల ఆత్మహత్యలపై ఒక ఎంక్వైరీ కమిటీ వేసి ఆయా యాజమాన్యాలపై క్రిమినల్ చర్యలు చేపట్టి విద్యార్థులకు న్యాయం చేయాలని ఇటువంటి సంఘటనలు పునరావృతం కాకుండా ప్రభుత్వం చర్యలు చేపట్టాలని , ప్రభుత్వం రాష్ట్ర వ్యాప్తంగా ఈ ఫీజుల దోపిడినీ అరికడుతూ సరైన విధంగా హేతుబద్ధంగా ఫీజుల విధానాన్ని నిర్ణయించి అన్ని ప్రైవేట్ ,కార్పొరేట్ కాలేజీలకు పంపించి ఆయా కాలేజీల విద్యాసంస్థల నోటీసు బోర్డులో పెట్టించాలని వామపక్ష విద్యార్థి సంఘాలుగా డిమాండ్ డిమాండ్ చేస్తున్నామన్నారు.

జిల్లా ఆణిముత్యం సీతారామరాజుకి ఉత్తమ అధికారి అవార్డు

అభినందనలు తెలిపిన ప్రజా సంకల్ప వేదిక

విశాలాంధ్ర-గొలుగొండ: గణతంత్ర దినోత్సవ సందర్భంగా జిల్లా కేంద్రం అనకాపల్లిలో జరిగిన కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా ఉత్తమ అధికారి అవార్డు తీసుకోవడం పట్ల ప్రజా సంకల్ప వేదిక (ఆర్టిఐ) రాష్ట్ర అధ్యక్షులు జక్కు నరసింహమూర్తి అభినందనలు తెలిపారు ఈ సందర్భంగా నరసింహమూర్తి విలేకరులతో మాట్లాడుతూ మన్యంలో ప్రజా సమస్యలపై పోరాటాలు జరిపి ప్రజలను చైతన్యవంతులుగా తయారుచేసిన నాటి అల్లూరి సీతారామరాజు అటువంటి ప్రాంతాల్లో ఆయన పేరు పెట్టుకున్న సీతారామరాజు నేడు ఉమ్మడి విశాఖ జిల్లా పరిషత్ ఆధీనంలో నక్కపల్లి ఏవోగా పనిచేస్తూ ఎంపీడీవో ఇన్చార్జిగా విధులు నిర్వహిస్తూ ప్రజా సమస్యల పరిష్కరించడంతోపాటు జవాబుదారీగా పనిచేస్తున్న సీతారామరాజుకి జిల్లా కలెక్టర్ జాయింట్ కలెక్టర్ ల ద్వారా ఉత్తమ అధికారి అవార్డుకు ఎంపిక చేసిన జిల్లా కలెక్టర్ కు కృతజ్ఞతలు తెలుపుచున్నాము అన్నారు రోలుగుంట కోటవురట్ల తదితర మండలాల్లో పని చేసిన చోట మండల ప్రజల అభిమానం పొందాలని నరసింహమూర్తి అన్నారు.

త్రినాధ రామకాసు కి ఉత్తమ విఆర్ఓ అవార్డు

విశాలాంధ్ర -నబ్బవరం: జిల్లా వీఆర్వోల సంఘం అధ్యక్షుడు సబ్బవరపు త్రినాధ రామకాసు కు గణతంత్ర దినోత్సవం సందర్భంగా జిల్లా కలెక్టర్ చేతుల మీదగా ఉత్తమ విఆర్వోగా అవార్డు పొందారు.అనకాపల్లి ఎన్టీఆర్ మున్సిపల్ స్టేడియంలో ఆదివారం నిర్వహించిన గణతంత్ర దినోత్సవ వేడుకలలో అనకాపల్లి జిల్లా కలెక్టర్ విజయ్ కృష్ణన్ చేతుల మీదుగా రామకాసు కు ఉత్తమ అవార్డు ప్రశంస పత్రాన్ని అందజేశారు.ఈ సందర్భంగా జిల్లాలోని విఆర్వోలు రామకాసు ను అభినందించి శుభాకాంక్షలు తెలిపారు. మండల విఆర్వోల సంఘం హర్షం వ్యక్తం చేశారు.

తునివలసలో పశువైద్య శిబిరం

విశాలాంధ్ర-చీడికాడ: మండలంలోని తునివలస గ్రామంలో చీడికాడ పశువైద్యాధికారిణి గాయత్రీదేవి ఆధ్వర్యంలో సోమవారం పశుఆరోగ్య శిబిరాన్ని నిర్వహించారు ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ 58పశువులకు సాదారణ చికిత్సలు 42పశువులకు గర్భకోశ వ్యాధుల చికిత్సలు 1 పశువుకు కృత్రిమ గర్భాదారణ 18 పశువులకు చూడి పరీక్షలు 28 పశువులకు 45 పెయ్యలకు 90మేకలకు నట్టల నివారణ మందులు పంపిణీ చేశామన్నారు 165 కోళ్ళకు టీకాలు వేశామని తెలిపారు ఈ కార్యక్రమంలో సర్పంచ్ వడల హైమ పెరపు కొండబాబు కొట్యాడ చిన్నంనాయుడు వడల అప్పలనాయుడు పాతాళం బాలకృష్ణ,సిబ్బంది మనోజ్ కుమార్ మాధవి శేషు గోపాలమిత్ర గూటాల అప్పలనాయుడు పాల్గొన్నారు.

పద్మశ్రీ అవార్డు గ్రహీత మంద కృష్ణ మాదిగ చిత్రపటానికి పాలాభిషేకం

విశాలాంధ్ర-సబ్బవరం: ఎంఆర్ పిఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మంద కృష్ణ మాదిగ కు భారత ప్రభుత్వం పద్మశ్రీ అవార్డు ప్రకటించడం పై ఎంఆర్ పిఎస్ మాజీ అధ్యక్షుడు గోటివాడ సామ్రాట్ కుమార్ , ఎమ్మార్పీఎస్ నాయకులు హర్షం వ్యక్తం చేసారు. ఈ సందర్భంగా మంద కృష్ణ మాదిగ చిత్రపటానికి పాలాభిషేకం చేసి సంబరాలు చేశారు. సబ్బవరం మండలంలోని అమృతపురం గ్రామంలో ఆదివారం రాత్రి ఎమ్మార్పీఎస్ మాజీ అధ్యక్షుడు గోటివాడ సామ్రాట్ కుమార్ ఆధ్వర్యంలోఎమ్మార్పీఎస్ ,ఎంఈఎఫ్, ఎంఎస్పి అనుబంధ సంఘాల నాయకులు పద్మశ్రీ అవార్డు గ్రహీత మందకృష్ణ మాదిగ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా సామ్రాట్ కుమార్ మాట్లాడుతూ మాదిగ హక్కులు పోరాటంలో 30 సంవత్సరాలు అలుపెరగని పోరాటం చేసిన మహనీయుడు మందకృష్ణ మాదిగని అన్నారు. అలాగే చిన్నారులకు గుండె వ్యాధులకు నయం చేయాలని, వికలాంగులకు పింఛన్లు ఇవ్వాలని ప్రభుత్వాలపై ఒత్తిళ్లు తీసుకొచ్చి పోరాటం చేసిన యోధుడు మందకృష్ణ మాదిగని ఆయన చేసిన సేవలు కొనియాడారు.ఈ కార్యక్రమం లో ఎంఈఎఫ్ జిల్లా అధ్యక్షుడు నీటిపల్లి ముత్యాలరావు జిల్లా ఎం ఎస్ పి ఉపాధ్యక్షులు మారేడుబూడి కోటి,ఇందుగుబిల్లి దేముడు బాబు, యర్రవరపు యేసు, ముత్యాలు, రాము, శివాజీ తదితరులు పాల్గొన్నారు.

వాకపాడు తారు రోడ్డు తనిఖీ

విశాలాంధ్ర-యస్.రాయవరం: ఇటీవల మండలంలోని వాకపాడు గ్రామంలోని రోడ్లు భవనాల శాఖ సంబంధించిన రోడ్డును మరమ్మత్తులు నిమిత్తము నిధులు మంజూరు చేసింది అందులో భాగంగా సుమారు కిలోమీటర్ పరిధిలో రోడ్డు మరమ్మత్తులు చేసి కొంతమేర కొత్తగా రోడ్డు నిర్మాణం చేశారు. దీంతో రోడ్డు నాణ్యత పరిశీలించడానికి క్వాలిటీ కంట్రోల్ డిఈ నరసింహామూర్తి ఆధ్వర్యంలో బృందం వచ్చి రోడ్డు ను తనిఖీ చేశారు కాంట్రాక్టర్ చేసిన పనులను కొలతలు తీసుకొని నమోదు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో క్వాలిటీ కంట్రోల్ ఏఈలు శ్రీధర్ రాము, కృష్ణారావు, ఎలమంచిలి ఏరియా ఎఈ సత్యవేణి తదితరులు పాల్గొన్నారు.

గోవాడ సుగర్స్ లో నిలిచిన క్రషింగ్!

- ముందుచూపు లేని ఎం.డి నిర్వాకం ....

- బేగాస్ నిల్వలు లేక 36 గంటలు పైగా నిలిచిన చెరకు గానుగాట...

- ఆందోళనలు, పడిగాపులతో చెరకు రైతులు....

విశాలాంధ్ర-చోదవరం: సహకార రంగంలో ప్రతిష్టాత్మకంగా మారిన గోవాడ సుగర్స్ లో చెరుకు క్రషింగ్ ముందు చూపులేని ఎం.డి యాజమాన్య నిర్వాకంతో సుమారు 36 గంటలు పైగా చెరుకు గానుగాట నిలిచిపోయింది. రెగ్యులర్ క్రషింగ్ ప్రారంభించి వారం రోజులు తిరగకముందే గానుగాట నిలిచిపోవడంతో సభ్య రైతులు ఆందోళనకరంగా పడిగాపులు కాయాల్సి వస్తోంది. కేన్ క్యారేజీ మోటారు రిపేరు, తగినంత బేగాస్ నిల్వలు లేకపోవడంతో శనివారం అర్ధరాత్రి సుమారు రెండు గంటల సమయంలో క్రషింగ్ నిలిచిపోయినట్లు ఫ్యాక్టరీ వర్గాలు తెలిపాయి. దీంతో శ్రీకాకుళం తదితర దూర ప్రాంతాల నుండి ధాన్యం ఊకను రప్పించి క్రషింగ్ కు ప్రయత్నించినప్పటికీ బాయిలర్లు మొండికేసాయి. ఫ్యాక్టరీలో క్రషింగ్ కు అవసరమైన బేగాస్ నిల్వపై ముందుచూపు లేని యాజమాన్య నిర్వాకంతో ధాన్యం ఊకపొట్టు కోసం సిబ్బంది పరుగులు తీశారు. బేగాస్ నిల్వలు లేకుండా క్రషింగ్ నిలిచిపోవడం ఫ్యాక్టరీ చరిత్రలో ఇదే మొదటిసారి అని రైతాంగం ఆరోపిస్తున్నారు. రెగ్యులర్ క్రషింగ్ ఆలస్యంగా ప్రారంభించినప్పటికీ ఫ్యాక్టరీని కాపాడుకోవాలనే చెరకు రైతులు ఆరాటంతో యార్డు ఆవరణలో చెరకు బండ్లు బారులు తీరాయి. రెండేళ్ల తర్వాత వెంకన్నపాలెం యార్డులోకి చెరకు బండ్లు లైన్లు కట్టాయి. రెండు రోజులు పైగా క్రషింగ్ నిలిచిపోవడంతో సభ్య రైతులు పలు ఇబ్బందులు తో ఆందోళన చెందుతున్నారు.

తిమ్మరాజుపేట లో రూ.60 లక్షలతో రామాలయ పునర్నాణం

విశాలాంధ్ర -మునగపాక: మండలంలో తిమ్మరాజు పేట గ్రామంలో సుమారు 60 లక్షలతో రామాలయం పునర్నిర్మాణం ఈ నెల 8వ తేదీన ప్రారంభిస్తున్నట్లు రామాలయ కమిటీ సభ్యులు తెలిపారు. ఈ సందర్భంగా సోమవారం వేడుకపోస్టర్ను ఆవిస్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామ ప్రజలు,విరాళ దాతలు,రామ భక్తుల సహాయ సహకారంతో విఘ్నేశ్వర, సీతారామ లక్ష్మణ ఆంజనేయ సహిత ఆలయం నిర్మాణం చేపట్టామన్నారు. ఈ నూతన ఆలయంలో విగ్రహ ప్రతిష్టాపన,శ్రీ చక్ర విష్ణు చక్ర నామాలతో తయారు చేయబడిన కలశ స్థాపన ఫిబ్రవరి నెల 8న భీష్మ ఏకాదశి సందర్భంగా ఉదయం ఎనిమిది గంటలకు వేద పండితుల ఆధ్వర్యంలో నిర్వహిస్తామన్నారు. ఫిబ్రవరి 6 నుంచి పలు కార్యక్రమాలు చేపడతామన్నారు.పంచలోహాలతో తయారు చేసిన ఉత్సవ విగ్రహాలను రామభక్తులు భద్రాచల రాములోరి సన్నిధిలో పూజలు నిర్వహించి రామాలయ నిర్మాణ కమిటీ ఆధ్వర్యంలో తీసుకొచ్చామన్నారు. ఈ రాష్ట్ర గవర కార్పొరేషన్ డైరెక్టర్ భీమరశెట్టి శ్రీనివాసరావు,మళ్ల స్వామినాయుడు,మాజీ సర్పంచ్ సూరిశెట్టి రాము,తిమ్మరాజుపేట గ్రామ ఉపసర్పంచ్ కాండ్రేగుల జగన్,శరగడం వెంకునాయుడు,పచ్చికోరు నర్సింగరావు,బొడ్డేడ సత్యనారాయణ, రామాలయ నిర్మాణ కమిటీ సభ్యులు,గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

మాడుగులలో ఎన్టీఆర్ భరోసా పింఛన్ల తనిఖీ

విశాలాంధ్ర-వి.మాడుగుల : ప్రభుత్వ ఆదేశాల మేరకు సోమవారం మాడుగులలో ఎన్టీఆర్ భరోసా పెన్షన్ తనిఖీ కార్యక్రమం నిర్వహించారు. ఆర్థోపెడిక్ డాక్టర్ కృష్ణమూర్తి. జనరల్ ఫిజీషియన్ అరుణ పింఛన్ దారులను పరిశీలించారు. అనంతరం వీటిని జిల్లా అధికారులకు పంపిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాడుగుల పంచాయతీ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ కె.మూర్తిబాబు, పంచాయతీ కార్యదర్శులు కే.కిరణ్ కుమార్, అప్పలరాజు, ఏఎన్ఎం సుగుణ, పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

47 మద్యం బాక్సులు స్వాధీనం

విశాలాంధ్ర -యస్. రాయవరం : మండలంలో గుడివాడ పంచాయతీ లక్ష్మీపతి రాజుపేట సమీపంలో ఆటోలోని అక్రమంగా తరలి వెళ్తున్న 47 మద్యం బాక్సులు ను ఎస్. రాయవరం పోలీసులు పట్టుకున్నారు స్థానిక ఎస్ఐ ఏ. విభూషణ్ రావు అందించిన వివరాలు ప్రకారంగా గుడివాడ సమీపంలో బంగారమ్మ పాలెం వెళ్లే మార్గంలో ఆటోలో మద్యం బాక్సులు వెళ్తున్నాయని సమాచారం అందిందన్నారు. అక్కడికి వెళ్ళగా ఆటో నిలిపి ఉండడంతో మద్యం ఆటోతోపాటు డ్రైవర్ నుఅదుపులో తీసుకున్నామని ఎస్ఐ వెల్లడించారు దీనిపై కేసు నమోదు చేసి చేస్తామని తెలిపారు.

వెంకటాపురంలో పశు ఆరోగ్య శిబిరం

విశాలాంధ్ర-మునగపాక: మండలంలో వెంకటాపురం గ్రామంలో పశుసంవర్ధక శాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న పశు ఆరోగ్య శిబిరాలను పాడి రైతులు సద్వినియోగం చేసుకోవాలని డాక్టర్ ప్రవీణ్ కుమార్ కోరారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పశువుల్లో తలెత్తే అనేక రకాల వ్యాధులకు వైద్య శిబిరాల ద్వారా ఉచిత మందులు పంపిణీ,టీకాలు వేయడం జరుగుతుందని అన్నారు.రైతులకు అవగాహన కల్పించి అనంతరం వైద్య శిబిరంలో ఆవులు,గేదెలకు వైద్య పరీక్షలు నిర్వహించి తగిన మందులు అందజేశారు.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ సుందరపు తాతాజీ,మాజీ గ్రామ సర్పంచ్ సుందరపు కనక అప్పారావు తదితరులు పాల్గొన్నారు

విశాలాంధ్ర
పేజ : 2
అనకాపల్లి
మంగళవారం 28, జనవరి 2025

పశు ఆరోగ్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలి

సర్పంచ్ గండి అరుణ

విశాలాంధ్ర-సబ్బవరం: ఉచిత పశు ఆరోగ్య శిబిరాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని మొగలిపురం గ్రామ సర్పంచ్ గండి అరుణ అన్నారు. మండలంలోని మొగలిపురం గ్రామంలో సోమవారం నిర్వహించిన ఉచిత పశు ఆరోగ్య శిబిరాన్ని గ్రామ సర్పంచ్ గండి అరుణ, ఎంపీటీసీ తమరాన సన్యాసమ్మ బంగారునాయుడు ప్రారంభించారు. ఈ పశు ఆరోగ్య శిబిరంలో 22 పశువులకు వైద్య పరీక్షలు, 40 పశువులకు గర్భకోశ వ్యాధుల చికిత్సలు, 18 పశువులకు చూడి తనిఖీలు, 62 దూడలకి నట్టల నివారణ మందులు, గొర్రెలకి నట్టల నివారణ మందులు వేసినట్లు గుల్లేపల్లి పశు వైద్యాధికారి డాక్టర్ బి. సంధ్య తెలిపారు. అలాగే అన్ని పశువులకు పేడ పరీక్షలు చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో పశు వైద్యాధికారి డా. ఎస్. స్వర్ణలత, పశు సంవర్ధక శాఖ సహాయకులు ఎ. రమేష్, డి. రమేష్, గోపాలమిత్ర దేముడుబాబు, ల్యాబ్ టెక్నీషియన్ మల్ల శంకర్, అంగలి నానాజీ, తమరాన సత్యనారాయణ, మేడపాటి రాము, అయినింటి రాజు, లైన్మెన్ నాయుడు, రైతులు పాల్గొన్నారు.

బంగారు ఆభరణాలు దొంగలించిన వ్యక్తి అరెస్ట్

పరవాడ డీఎస్పీ విష్ణు స్వరూప్

విశాలాంధ్ర-సబ్బవరం: మండలంలోని గంగవరం గ్రామంలో దొంగతనానికి గురైన బంగారు ఆభరణాలు దొంగిలించిన వ్యక్తిని అరెస్టు చేసినట్లు పరవాడ డి.ఎస్.పి వల్లెం విష్ణు స్వరూప్ తెలిపారు. స్థానిక పోలీస్ స్టేషన్లో సోమవారం జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ గంగవరం గ్రామానికి చెందిన మాటూరు రామారావు ఈ నెల 12న తన ఇంటిలో బంగారు ఆభరణాలు దొంగతనం జరిగినట్లు ఫిర్యాదు చేశారని, ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేసి బంగారు ఆభరణాలు పట్టుకున్నట్లు తెలిపారు.గంగవరం గ్రామానికి చెందిన మాటూరు సాయికుమార్ (25) సోమవారం సబ్బవరం ఎన్టీఆర్ సర్కిల్ జంక్షన్లో బంగారు ఆభరణాలు తాకట్టు పెట్టడానికి అనుమానాస్పదంగా తిరుగుతూ ఉన్న సమయంలో స్థానిక సి .ఐ పిన్నింటి రమణ తమ సిబ్బంది తో పట్టుకున్నట్లు పోలీసులు తెలిపారు. దీంతో సాయికుమార్ ను అరెస్టు చేసి బంగారు ఆభరణాలు రికవరీ చేశామని అన్నారు. రికవరీ చేసిన బంగారు ఆభరణాలు 23 తులాలు ఉందని అన్నారు. దీని విలువ సుమారు 15 లక్షలు రూపాయలు ఉంటుందన్నారు. అలాగే నిందితుడు సాయికుమార్ పై గతంలో ఇసుప ముక్కల కేసు ఉందని అన్నారు.పోక్సో కేసు లో కూడా నిందితునిగా ఉన్నట్లు తెలిపారు.అలాగే ఇటీవల మైనర్ బాలిక అదృశ్యం కేసులో కూడా

ఎ-2 నిందితుడిగా ఉన్నాడని, బంగారు ఆభరణాల దొంగతనం కేసులో ప్రధాన నిందితుడిగా ఉన్నాడు. సాయికుమార్ ను అరెస్టు చేసి కోర్టుకు తరలించినట్లు పోలీసులు తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక సీ.ఐ పిన్నింటి రమణ, హెడ్ కానిస్టేబుల్ పరదేశి రావు, పలువురు సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

వైభవంగా ముగిసిన మహా చండీ యాగం

విశాలాంధ్ర-యస్. రాయవరం : మండలంలో కొత్త అగ్రహారం గ్రామంలోని ఈ నెల 17వ తేదీ నుండి ప్రారంభమైన కోటి కుంకుమార్చన మహా చండి పూర్వక గాయత్రి యాగం వైభవంగా ముగిసింది. అందులో భాగంగా సోమవారం ఉదయం పిఠాపురం వాస్తవ్యులు ఇంద్రగంటి నారాయణ సోమయాజులు ఆధ్వర్యంలో మహా పూర్ణాహుతి అనంతరము పక్కనే ఉన్న వరాహ నదిలో అవభృత స్నానము కార్యక్రమాన్ని ఏర్పాటు చేయడంతో అధిక సంఖ్యలో భక్తులు వచ్చి స్నానం ఆచరించారు. అనంతరము లోక కళ్యాణం కొరకు శివపార్వతులతో శాంతి కళ్యాణం నిర్వహించారు. వచ్చిన భక్తులకు తీర్థ ప్రసాదాలు అందజేశారు. అనంతరం భారీ అన్న సమారాధన ఏర్పాటు చేయడంతో భక్తులు అన్న ప్రసాదాలను స్వీకరించారు. ఈ కార్యక్రమంలోని ఐరుకు సోమేశ్వరరావు గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా నవతరం ఫౌండర్ పుట్టినరోజు వేడుకలు

విశాలాంధ్ర-రోలుగుంట : రోలుగుంట మండలం బుచ్చంపేట గ్రామానికి చెందిన యూత్ ఐకాన్ మరియు నవతరం ఫౌండర్ సబ్బవరపు లక్ష్మీ నారాయణ (వంటి) పుట్టిన రోజు వేడుకలు సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా నిరుపేదలకు అన్నదాన కార్యక్రమం చేపట్టారు. ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు విద్యా సామాగ్రి ప్యాంకులు, పెన్స్, స్టూడెంట్ డైరీస్, పెన్సిల్ కిట్స్ అందజేశారు. మరియు ప్రభుత్వ హాస్పటల్లో రోగులకు పోషక ఆహారం పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, స్కూల్ ఛైర్మన్ ఉలబాల రమణ, వార్డు కార్యదర్శి అనిమిరెడ్డి రమణ, కర్రి రాము నాయుడు, రెడ్డి భాస్కర్ రావు, పెబ్బులి శ్రీను తదితరులు పాల్గొన్నారు. ..

మందకృష్ణ మాదిగకు పద్మశ్రీ పురస్కారంపై

హర్షం వ్యక్తం చేసిన మాదిగ ఉద్యోగ సంఘాలు, ఎమ్మార్పీఎస్ కార్యకర్తలు

విశాలాంధ్ర-చోడవరం : ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపకులు మందకృష్ణ మాదిగ కు పద్మశ్రీ పురస్కారం సందర్భంగా మాదిగ ఉద్యోగ సంఘం నాయకులు, కార్యకర్తలు ఆధ్వర్యంలో కేక్ కటింగ్ చేసి హర్షం వ్యక్తం చేశారు. ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు వై. పైడిరాజు ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో మాదిగ ఉద్యోగ సంఘం అనకాపల్లి జిల్లా ప్రధాన కార్యదర్శి, సభా అధ్యక్షతన ఉద్యోగుల సంఘం అనకాపల్లి జిల్లా సీనియర్ నాయకులు కండెల్లి వెంకట్రావు కేక్ కట్ చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ, ఎమ్మార్పీఎస్ 30 సంవత్సరాల పోరాట ఫలితంగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు గుర్తించి మంద కృష్ణ మాదిగ కు పద్మశ్రీ పరిస్కారం రావడం చాలా సంతోషమని అన్నారు. ఫిబ్రవరి 7 వ తేదీన హైదరాబాదులో జరిగే లక్ష డప్పులు, వేల గొంతులు కార్యక్రమాన్ని ప్రతి ఎమ్మార్పీఎస్ కార్యకర్తలు డప్పులతో పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ సీనియర్ కార్యకర్త వై. సూర్యనారాయణ, వై. శ్రీరాములు, వై.లింగాలు, దేవుడు, వి, నత్తిబాబు, వైమాణిక్యం వై.చంద్రరావు, పి.దేవుడు, ఏ.చిన్న, దేముడు, మార్పీఎస్ యువ నాయకులు ఆనంద్, మాలిబాబు, ప్రకాష్ , ప్రసాద్ , కొండబాబు, సంతోష్, పేడమట్ల సూర్య గణేష్, ప్రుధ్వి, తదితర ఎమ్మార్పీఎస్ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

ధాన్యం కొనుగోలుకు అనుమతి ఇప్పించండి

టిడిపి మండల పార్టీ అధ్యక్షులు, రైతులు వినతి

విశాలాంధ్ర-తెర్లాం: మండలంలో పలు గ్రామాలలో సుమారు 2000 కింటాళ్లలో ధాన్యం నిల్వలో ఉన్నాయని వాటికి మిల్లర్స్ పరిమిషన్ లేదని కావున పర్మిషన్ ఇప్పించాలని టిడిపి మండల పార్టీ అధ్యక్షులు ఎన్ వెంకట్ నాయుడు, మరియు రైతులు సోమవారం గ్రీవెన్స్ లో తాసిల్దార్ జి హేమంత్ కుమార్ కు వినతి పత్రం ఇచ్చారు. దీనికి తాసిల్దార్ స్పందించి విజయనగరం డిఎం దృష్టికి తీసుకువెళ్లి త్వరలో పర్మిషన్ ఇప్పించేందుకు కృషి చేస్తానని ఆయన హామీ ఇచ్చారు.

కల్లుగీత కులాలకు మద్యం షాపుల దరఖాస్తుల ఆహ్వానం...

విశాలాంధ్ర-చోడవరం: ప్రభుత్వ జీవో ఎంఎస్ నెంబర్ 13 ప్రకారం కల్లుగీత కులాలకు అనకాపల్లి జిల్లాలో 15 మద్యం దుకాణాలకు కేటాయించారని వాటిని భర్తీ చేసేందుకు దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు చోడవరం సర్కిల్ ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ సీఐ కె.వి.పాపు నాయుడు సోమవారం ఒక ప్రకటనలో తెలియజేశారు. అందులో భాగంగా చోడవరం ప్రొహిబిషన్ %ఈ% ఎక్సైజ్ సర్కిల్ పరిధిలో రెండు మద్యం షాపులు గీత కులాలు వారికి కేటాయించబడ్డాయి. అందులో దేవరపల్లి మండలానికి కేటయించిన ఒక మద్యం షాపు యాత కులానికి మరియు రెండవ షాపు బుచ్చయ్యపేట మండలానికి శెట్టిబలిజ కులాలకు కేటాయించడమైనది. ఈ షాప్స్ కు సంబంధించి అర్హతలు ఈ క్రింది విధంగా ఉన్నాయి. 1. అప్లికేంట్ లోకల్ జిల్లాకు చెందిన వార్మై ఉండాలి %ఈ% నేటివిటీ సర్టిఫికెట్ మరియు క్యాస్ట్ సర్టిఫికెట్ జతపరచవలెను 2.అప్లికేంట్స్ జిల్లాకు కేటాయించిన కల్లుగీత కులాలు కుటుంబాలకు చెందినవారే ఉండాలి.3.అప్లికేషన్ ప్రవేశ రుసుము రూ .రెండు లక్షల రూపాయిలు . 4 సోమవారం నుండి అభ్యర్థులు తమ దరఖాస్తులను చోడవరం నందు కల ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ స్టేషన్ నందు స్వీకరించబడును అని తెలిపారు. దరఖాస్తు చేసుకునేందుకు ఫిబ్రవరి 5 చివరి తేదీ అని తెలియజేశారు.

ఘనంగా గ్రామ ఉప సర్పంచ్ బొడ్డేడ జన్మదిన వేడుకలు

విశాలాంధ్ర-మునగపాక: గ్రామ ఉప సర్పంచ్,3వ వార్డు సభ్యుడు,జనసేన పార్టీ యువ నాయకుడు బొడ్డేడ అప్పలనాయుడు జన్మదిన వేడుకలు సోమవారం బృందావనం రెసిడెన్సీలో ఘనంగా నిర్వహించారు. రాష్ట్ర గవర కార్పొరేషన్ ఛైర్మన్ మళ్ల సురేంద్ర అప్పలనాయుడును ఘనంగా సత్కరించారు.అనంతరం అభిమానులు అప్పలనాయుడుతో కేక్ కట్ చేయించి శుభాకాంక్షలు తెలిపారు.